శిథిలావస్థలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి

● భయాందోళనలో స్థానికులు, ప్రయాణికులు ● అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా బ్రిడ్జి

ఫతేనగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఫతేనగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని అనుకొని ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలుతుందో తెలియని ప్రమాదకర పరిస్థితికి చేరుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదవశాత్తు బ్రిడ్జి కూలితే ఏలాంటి ముప్పు సంభవిస్తుందోనని ప్రయాణికులు, ఇక్కడి ప్రజలు జంకుతున్నారు.

35 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన బ్రిడ్జి..

ఫతేనగర్ రైల్వే ట్రాకు దాటెందుకు ప్రజలు ఇబ్బందులు పడుతుండడం, పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని స్థానికులు కొందరు మృతి చెందడంతో స్పందించిన అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థం (గత 35 సంవత్సరాల క్రితం) ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. ఫతేనగర్, ఇందిరాగాంధీపురం, ఎల్‌బీఎస్‌నగర్ ప్రాంతాల వాసుల సౌకర్యార్థం ఇక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. సమయానుకూలంగా ఫతేనగర్‌కు ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ రావడంతో జీడిమెట్ల, దుండిగల్, ఓల్డు బోయిన్‌పల్లి, కొంపల్లి, బాలానగర్, ఫతేనగర్ తదితర ప్రాంతాలకు చెందిన నివాసితులు సికింద్రాబాద్, లింగంపల్లికి వైపు వెళ్లేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఆటోల్లో వచ్చి ఫతేనగర్ ఫ్లైఓవర్‌పై ఆటో ఆపుకొని బ్రిడ్జి మెట్లపై స్టేషన్‌కు చేరుకుంటూ ఉంటారు. రోజుకు వందలాది మంది ఇక్కడ రాక పోకలు సాగిస్తుంటారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని కూలిపోయేందుకు సిద్ధంగా ఉండడంతో ప్రజలు ఈ బ్రిడ్జిని ఎక్కకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎంట్రన్స్‌లో దిగి ఫతేనగర్ రైల్వే స్టేషన్‌కు కాలినడకన చేరుకుంటున్నారు.



శిథిలావస్థకు చేరుకున్న ఫుట్‌ఓవర్‌బ్రిడ్జి

బ్రిడ్జిపై పోకిరీలు, మద్యం బాబుల హల్‌చల్

బ్రిడ్జి వినియోగం తగ్గడంతో బ్రిడ్జిపూర్తిగా దుర్గంధ భరితంగా మారింది. బ్రిడ్జిపై కొందరు మద్యం, గంజాయి, మత్తు పదార్థాలు తాగుతూ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా చేసుకున్నారు. రాత్రి 10 దాటితే అక్కడ మందు బాబుల గుంపు దర్శనమిస్తుందని ప్రయాణికులు చెబుతున్నారు. బిర్యాని ప్యాకెట్లను మెట్లపై పారవేసి అక్కడే మూత్ర, మల విసర్జన చేస్తుండడంతో బ్రిడ్జి పూర్తిగా దుర్గంధ భరితంగా మారిందని స్థానికులు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి బ్రిడ్జిపైకెక్కి సమస్యలు కొని తెచ్చుకోవడం ఎందుకని ప్రజలు బ్రిడ్జి వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇప్పటికైనా రైల్వే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జిని తొలగించి ప్రజలకు రక్షణ కల్పించాలని రైల్వే అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

నూతన బ్రిడ్జి నిర్మించండి



బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉంది. ఈ విషయమై ఎన్నో సార్లు సంబంధిత అధికారులకు స్థానిక కార్పొరేటర్‌కు కూడా విన్నవించాం. ఎన్నో సాకులు చెప్పి దాటవేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బ్రిడ్జిని తొలగించి నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి.

- భాణేష్ ముదిరాజ్, బీజేపీ నాయకుడు, ఫతేనగర్

మెట్లు ఎక్కలేక పోతున్నాం..



ఫతేనగర్ ఫ్లైఓవర్ పై దిగి ఎలాగోలా మెట్లు దిగి రైల్వే స్టేషన్‌కు వెళ్దామనుకుంటే మెట్లపై నడువలేనంత దుర్గంధ భరితంగా ఉంది. మెట్లపై గంజాయి, మద్యం బాటిళ్లు, మూత్రం, మల విసర్జన చేస్తుండడంతో నడవాలంటే నరకంగా ఉంది. ఇలాంటి పరిస్థితలో ఉన్న బ్రిడ్జి ఉన్న కూడా లాభం లేదు.

- బి.సువర్ణ, ఫతేనగర్

అందరికీ సంక్షేమ పథకాలు



సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ఫతేనగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పతేనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొని కేక్ కట్‌చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు పంచి పెట్టారు. ఈసందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజా కంఠక పాలన పోయి ప్రజా రంజక పాలన వచ్చిందన్నారు. రానున్న నాలుగు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహం రూప కల్పనపై బీఆర్ఎస్ నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 9న సెక్రటేరియెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్న తెలంగాణ తల్లి విగ్రహం సబ్బండ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదిద్దబడిందని కూకట్‌పల్లి కాంగ్రెస్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూడగానే మన తల్లిని చూసిన అనుభూతి కలుగుతోందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కుక్కల రమేష్, కె.రాజూముదిరాజ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, అబ్దుల్ బాకీ, చిటకోరు కృష్ణ, శేఖర్, మద్దూరి రాము, హరిప్రసాద్, శివచౌదరీ, రమణ, వాసు, జహంగీర్, నవాబ్, రాజ్ పటేల్, జ్యోతి, రజని పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరిస్తున్నాం



ఫిరోజ్‌గూడలో గడప గడపకు వెళ్లి పార్టీ కరపత్రాలు పంచుతున్న యుగంధర్‌రెడ్డితో కాంగ్రెస్ నాయకులు

బాలానగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా బాలానగర్ డివిజన్ నాయకులు ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో మునిగి తేలుతున్నారు. కూకట్‌పల్లి ఏ బ్లాకు ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధి ఫిరోజ్‌గూడాలో గడప గడపకు వెళ్లి కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించారు. ఈసందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ... గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో వెళ్తున్న తమకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. సంక్షేమ ఫలాలు సకాలంలో అందేలా చూడాలని ప్రజలు తమను కోరుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మధూగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టి ప్రసన్న, నాయకులు మధూమోహన్, గజానంద్ శేఖర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సిరెడ్డికి సన్మానం



టీడీడీ పాలకమండలి సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డిని సన్మానిస్తున్న ఐటీడీపీ అధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు

హైదర్‌నగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా నియమితులై బాధ్యతలు చేపట్టిన టీడీపీ నాయకుడు నన్నూరి నర్సిరెడ్డిని ఆదివారం కూకట్‌పల్లి జలవాయువిహార్ కమ్యూనిటీహాల్‌లో ఐటీడీపీ అధ్యక్షుడు తాళికోట హరికృష్ణ సన్మానించారు. అంతకుముందు నర్సిరెడ్డి జేఎన్‌యూటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా సభాప్రాంగణానికి చేరుకున్నారు. కార్యక్రమంలో నందమూరి సుహాసిని అక్క, యువసేన అధ్యక్షుడు హరిసురేష్‌బాబు, ఐటీడీపీ మాజీ ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ అరూప్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ



చర్చి పాస్టర్ డా. సుధాకర్‌తో కలిసి దుస్తులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): హస్మత్‌పేటకు చెందిన కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీ చర్చి పాస్టర్ డా.ఏ. సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని పేదలకు దుప్పట్లు, పురుషులకు, మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. పేద ప్రజలకు అండగా నిలవడం వారి సహృదయానికి నిదర్శనమని ఆయన అన్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, సీనియర్ నాయకుడు కర్రెజంగయ్య, మక్కల నర్సింగ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, బాలరాజు, సరోజ, సత్యనారాయణ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.27, వంకాయ రూ.28, బెండకాయ రూ.35, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.35, కాకరకాయ రూ.20, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.18, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.47, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.28, చిక్కుడుకాయ రూ.45, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.41, క్యాప్సికం రూ.55, ఆలుగడ్డ రూ.35, కీర రూ.23, దోసకాయ రూ.23, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.55, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.49, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.35, గుమ్మడికాయ రూ.40, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.18-20, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.40, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.65, లోబా రూ.20, ఆ కాకరకాయ రూ.95. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి ఉంటుంది. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలు ఏమున్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

కాలభైరవ స్వామికి పూజలు

బాలానగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లోని కాలభైరవ స్వామి ఆలయంలో కాలభైవర స్వామి జయంతి, వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగా యి. స్థానిక నాయకులు యాదగిరి యాధవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో స్వామికి అభిషేకం, హోమం, పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు హనుమంతుయాదవ్, బాలరాజు యాదవ్, అశ్విన్‌యాదవ్, మహేష్ యాదవ్, డా.కే.రంగారావు పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





భక్తుల పూజలందుకున్న కాలభైరవ స్వామి, పూజల్లో పాల్గొన్న భక్తులు

డా. శ్రీకాష్‌కు జాతీయ కామధేను అవార్డు



రాష్ట్ర హైకోర్టు జడ్జీ జస్టిస్ సూరేపల్లి నంద చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డా.విన్నకోట శ్రీప్రకాష్

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డా.విన్నకోట శ్రీకాష్ జాతీయ కామదేను అవార్డు అందుకున్నారు. ఈ మేరకు ఆదివారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కొన్నేళ్లుగా కేపీహెచ్‌బీ నాలుగో రోడ్డులోని మైక్రో ఈఎన్‌టీ హాస్పిటల్ ప్రారంభించి క్వాలిటీ ట్రీట్‌మెంట్ ద్వారా రోగుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ క్రమంలో చెవి, ముక్కు, గొంతు వైద్యసేవలను గుర్తించి కామదేను అవార్డు అందజేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

అయ్యప్ప పడిపూజ



పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు

బాలానగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ రాజూకాలనీలో గోపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప పడిపూజ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఈ పూజలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, గురుస్వామి ఎలిజాల యాదగిరి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప శరణు ఘొష, అయ్యప్ప భక్తుల భజనలలో పరిసర ప్రాంతాలు మారుమ్రోగాయి.

నేడు బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

హైదర్‌నగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం భవనం సోమవారం ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాస్టర్లు, చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి

హైదర్‌నగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పాపిరెడ్డినగర్‌లో శనివారం రాత్రి మినిస్ట్రీస్ సెమీ క్రిస్మస్ వేడుకలు చర్చి ఫాదర్ అలిగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి పాపిరెడ్డినగర్ కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వారికి అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యకరమంలో పాస్టర్లు సోలమన్, జైపాల్‌రెడ్డి, తెట్టెబావి ఆనంద్, కృపాల్‌రెడ్డి, ప్రమోద్, సునీల్ పాల్గొన్నారు.

జీవనశైలి, ఆరోగ్యపు అలవాట్లను మార్చుకోవాలి



మధుమేహంపై అవగాహన కల్పిస్తున్న డా.గురుదత్త ఆమిన్

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జీవనశైలి, ఆరోగ్యపు అలవాట్లు మార్చుకోవాలని మాధవ్‌బాగ్ ముంబై చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.గురుదత్త ఆమిన్ అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ వసంతనగర్‌లో మాదవ్‌బాగ్ ఆయుర్వేద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మధుమేహం రివర్సల్‌పై రోగులు, సాధారణ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రస్తుతం గుండె జబ్బులు, మధుమేహం, థైరాయిడ్, బీపీ వంటి లైఫ్‌స్టైల్ వ్యాధులకు ఆయుర్వేదంతో అరికట్టే విధానాల గురించి డాక్టర్ వివరించారు. మందులు వాడుతున్న వారు డోస్‌లు తగ్గించుకోవడం, ఆయా వ్యాధులు వచ్చేవారికి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై సుమారు 300 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి వైద్యులు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు ఎం.సత్యనారాయణ, ప్రభావతి, టి.ప్రేమందరావు, కిషన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

ఉప్పల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రేమించిన యువతి దూరం కావడంతో పాటు యువతి తల్లిదండ్రులు పెట్టిన కేసుతో జైలుకు వెళ్లి రావడంతో మనస్తాపానికి గురై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అజ్మత్‌నగర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జగద్గిరిగుటకు చెందిన నిలుగురి కుమార్ మూడు నెలల క్రితం ఉప్పల్ అజ్మత్‌నగర్‌కు వచ్చి ఇళ్లు అద్దెకు తీసుకొని ఉంటున్నాడు. ఇతనికి ఇద్దరు కుమారులున్నారు. ఓ కుమారుడు రఘుప్రసాద్(20) హబ్సిగూడలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. అతడు జగద్గిరిగుట్టలో ఉన్నప్పుడు ఓ యువతితో ప్రేమలో పడ్డాడు. ఆ యువతి తల్లిదండ్రులు కేసు పెట్టడంతో రఘుప్రసాద్ జైలుకు వెళ్లి వచ్చాడు. ఈ క్రమంలో మకాంను అజ్మత్‌నగర్‌కు మార్చారు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన రఘుప్రసాద్ శనివారం రాత్రి ఇంట్లో అందరూ పడుకున్న తర్వాత ఉరేసుకున్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సైబర్ నేరాల్లో డబ్బు రికవరీలో.. దేశంలోనే తెలంగాణ టాప్

● ఈ ఏడాదిలో రూ. 140 కోట్లు రికవరీ చేసి.. బాధితులకు అందజేత : డీజీపీ శిఖాగోయల్



ప్రసంగిస్తున్న శిఖాగోయల్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలను చేదించి, డబ్బు రికవరీ చేయడంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే టాప్‌లో ఉందని డీజీ, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ పేర్కొన్నారు. హైటెక్స్‌లోని శిల్పకళావేదికలో ఆదివారం జరిగిన టెడెక్స్ 10వ ఎడిషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 170 రకాల మోసాలతో సైబర్ క్రిమినల్స్ మీ డబ్బును దోచుకుంటారని తెలిపారు. సుమారు 1200 మంది హాజరైన ఈ కార్యక్రమానికి ట్యాంక్‌బండ్‌లో దూకి ఆత్మహత్యకు యత్నించిన ఎంతో మంది రక్షించిన ట్యాంక్‌బండ్ శివ, సినీ దర్శకుడు నిర్మాత నాగ్ అశ్విన్, రవి ప్రభ, డాక్టర్ ప్రహ్లాద్ రామారావు ప్రఖ్యాత ఏరోస్పేస్ శాస్త్రవేత్త, ఎన్టీటీవీ ఎడిటర్ ఉమా సుధీర్, వహరేవాహ్ వెబ్‌సైట్ చెఫ్ సంజయ్ తుమ్మా, రాజ్యసభ ఎంపీ అయోధ్య రామిరెడ్డి తదితరులు హాజరై ప్రసంగించారు.

'బచ్‌పన్'లో ఆటల పోటీలు



విజేతలైన విద్యార్థులతో డైరెక్టర్ మురళీధర్ రెడ్డి, ఇందులతలు

అమీర్‌పేట, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ పాఠవాలను వెలికితీసేందుకే వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు కూకట్‌పల్లి రామయ్యనగర్‌లోని బచ్‌పన్ అక డమిక్ హైట్స్ పబ్లిక్ పాఠశాల డైరక్టర్ మురళీధర్ రెడ్డి అన్నారు. ఈ పాఠశాలలో శనివారం కూకట్‌పల్లి, టోలీచౌక్, భాగ్యనగర్, మధురానగర్, ఎస్ఆర్‌నగర్ బచ్‌పన్ పాఠశాలలు పాల్గొన్నాయి. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన, జనరల్ నాలెడ్జి పోటీల్లో విద్యార్థులు తమ సత్తాను చాటారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులను మురళీధర్ రెడ్డి అభినందించారు. ఈ పోటీలను విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఆవిష్కరణకు వేళాయే..





సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. విగ్రహాన్ని సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభ ఏర్పాట్లను చేస్తున్న కార్మికులు

సంబురం.. అబ్బురం





ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సెక్రటేరియట్ సమీపంలోని హెచ్‌ఎండీఏ మైదానంలో ఆదివారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత విభావరి నిర్వహించారు. వీటిని తిలకిస్తున్న ఆహుతులు



ట్రాఫిక్ జంఝాటం

ఆదివారం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ఎయిర్‌షో ముగిసిన తర్వాత సెక్రెటేరియట్ మార్గంలో ట్రాఫిక్ జామ్

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086

'సర్వే'కు గేటెడ్ కమ్యూనిటీల విముఖత!

- జంటసర్కిళ్ల పరిధిలో తీరు ఇదీ
- వివరాలు తెలిపేందుకు ఇతర రాష్ట్రాల ప్రజల నిరాకరణ
- 30 శాతం మంది సర్వే వద్దని లిఖిత పూర్వకంగా వెల్లడి



గచ్చిబౌలి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు శేరిలింగంపల్లి జంటసర్కిళ్లలో ప్రజల సహకారం కరువైంది. శేరిలింగంపల్లి సర్కిల్‌లో దాదాపు 30శాతం ప్రజలు సర్వేకు ముందుకు రాలేదని అధికారులు ఇచ్చిన సమాచారం ద్వారా తెలుస్తోంది. ఉపాధి, ఉద్యోగం నిమిత్తం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ ఉంటున్న వారు కుటుంబ సర్వేకు సహకరించ లేదని సమాచారం. దాదాపు నెల రోజుల పాటు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిగింది. ఎక్కువ శాతం గేటెడ్ కమ్యూనిటీలు, అపార్టుమెంట్ వాసులు మొదట్లో సర్వేకు ముందుకు రాలేదు. ఎన్యూమరేటర్లను కనీసం ఇంటి గేటు లోపలికి కూడా అనుమతించ లేదు. ఉపకమిషనర్ వారితో సంప్రదింపులు జరపడంతో సర్వేకు ఒప్పుకున్నారు. ఇంటింటికీ తిరగకుండా కేవలం క్లబ్‌హౌస్ వద్ద ఉంటే సమాచారం ఇస్తామని అధికారులకు చెప్పినట్లు తెలిసింది. గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాల్లో ఇతర రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా ఉంటున్నారు వారంతా సర్వే తమకు అక్కరలేదని ఖరాఖండిగా చెప్పినట్లు అధికారులు తెలిపారు.

- శేరిలింగంపల్లిలో 1,28,700 కుటుంబాలు (ఇళ్లు) ఉండగా, వాటిలో 90,875 ఇళ్లను సర్వే చేశారు. మిగతా 30 శాతం మంది తమకు సర్వే అవసరం లేదని లిఖిత పూర్వకంగా పేర్కొనగా, కొన్ని ఇళ్లకు తాళాలు వేసి ఉండగా, మరికొంత మంది సొంత ఊర్లలో సర్వేకు హాజరయ్యారని అధికారులు పేర్కొన్నారు. 30 శాతం మంది తమకు సర్వే అవసరం లేదని లిఖిత పూర్వకంగా ఇచ్చారన్నారు. ప్రజలు ఇష్ట పూర్వకంగా వివరాలు ఇస్తే తీసుకున్నాం.. బలవంతం చేయలేదని అధికారులు చెప్తున్నారు.
- చందానగర్ సర్కిల్‌లో కూడా కొంతమంది సర్వేకు ముందుకు రాలేదని తెలిసింది. ఈ సర్కిల్‌లో మొత్తం 93,898 ఇళ్లు (కుటుంబాలు) ఉన్నాయని అధికారులు తేల్చగా, వాటిలో 89,149 ఇళ్లను సర్వే చేశారు. అధికారులు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు నానా అవస్థలు పడి పూర్తిచేశారు. కొంతమంది సొంతూళ్లకు వెళ్లగా, 1037 ఇళ్లు డోర్‌లాక్ చేసి ఉన్నాయని, ఇంకొందరు సర్వేతో లాభం ఏమిటని ప్రశ్నించారని ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి తెలిపారు. సుమారు 3 వేల మంది తమకు సర్వే అవసరం లేదని లిఖితపూర్వకంగా పేర్కొన్నారన్నారు. 94 శాతం అధికారులు సర్వేను పూర్తిచేశారు.
- సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని మైహోం, రాంకీటవర్స్‌తో పాటు ఇతర గేటెడ్ కమ్యూనిటీలో ఇంటింటి సర్వే నిర్వహించారు. కొంతమంది సర్వే అవసరం లేదని రాసి ఇచ్చారు. ఐఐటీ, ట్రిపుల్‌ఐటీ సంస్థల్లో కూడా సర్వే నిర్వహించారు.

గేటెడ్ కమ్యూనిటీల్లో సహకారం కరువు

శేరిలింగంపల్లి సర్కిల్‌లో ఎక్కువ శాతం ఇతర రాష్ట్రాల వారు ఉంటున్నారు. వీరు తమ సిబ్బందిని అనుమతించలేదు. నేను, జోనల్ కమిషనర్ స్వయంగా వెళ్లి గేటెడ్ కమ్యూనిటీవాసులకు నచ్చ చెప్పడంతో అనుమతించారు. అయినప్పటికీ పూర్తి స్థాయిలో సహకరించలేదు. కొంతమంది ఇళ్లకు డోర్‌లాక్ ఉంది, సిబ్బంది వారి వివరాలు తీసుకునేందుకు ఇంకా వెళ్తున్నారు. సర్వేలో సేకరించిన సమాచారం అప్‌లోడ్ చేస్తున్నాం. 50 శాతం వరకు పూర్తైంది.

- ముకుందారెడ్డి, శేరిలింగంపల్లి సర్కిల్ డీసీ

కొంత మందే వివరాలు చెప్పారు

చందానగర్‌లోని గేటెడ్ కమ్యూనిటీ, అపార్ట్‌మెంట్ వాసులు సర్వేకు ముందుకు రాలేదు. ప్రత్యేక చొరవ తీసుకుని మేము సంప్రదింపులు జరపగా, లోపలికి అనుమతించారు. కానీ క్లబ్ హౌస్ వద్ద ఉండాలని చెప్పి అక్కడికి కొంతమంది మాత్రమే వచ్చి వివరాలు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము సర్వే చేశాం.

- మోహన్‌రెడ్డి, చందానగర్ సర్కిల్ డీసీ



తైక్వాండో అకాడమీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ

చదువులోనేకాదు.. క్రీడల్లోనూ రాణించాలి

మియాపూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల ఆసక్తికి అనుగుణంగా ఆయా క్రీడల్లో వారికి శిక్షణనిచ్చి, ప్రోత్సహించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ గంగారంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుల్ తైక్వాండో అకాడమీని ఆయన ప్రారంభించి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేటి సమాజంలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని, తైక్వాండో, కరాటే విద్యలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అత్యుత్తమ శిక్షణ పొంది జాతీయ స్థాయిలో రాణించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, బాలింగ గౌతమ్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మోహన్ ముదిరాజ్, శ్రీనివాస్, కంది జ్ఞానేశ్వర్, భగత్, రాజు, పారునంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి 2 కే రన్‌ను ప్రారంభిస్తున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

జోనల్ కార్యాలయం వద్ద 2 కే రన్

గచ్చిబౌలి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వేడుకల్లో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ఆవరణలో 2 కే కెరన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి జెండా ఊపి 2 కే రన్‌ను ప్రారంభించారు. జోనల్ కార్యాలయం నుంచి హెచ్‌సీయూ వర్సిటీ వరకు, వర్సిటీ నుంచి జోనల్ కార్యాలయం వరకు ఈ రన్ కొనసాగింది. కార్యక్రమంలో ఉప కమిషనర్లు, జోనల్ కార్యాలయంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహాకాలభైరవాష్టమి పూజలు



కాలభైరవస్వామికి పుష్పాభిషేకం

భెల్‌కాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ కాలనీలోగల శ్రీ వెంకటేశ్వర, యోగేశ్వరస్వామి దేవస్థానంలోగల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అంతరాలయంలో జరుగుతున్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం మహాకాలభైరవాష్టమి పూజలు ఘనంగా జరిగాయి. కాలభైరవస్వామి దేవాలయంలో నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు, హోమాలను నిర్వహించారు. ఉదయం స్వర్ణాకర్షణ భైరవ పాశుపత మహారుద్రాభిషేకం, కాలసర్పదోష అష్టనాగశాంతి పూజ, అష్టభైరవ సహిత కాలరుద్ర హోమం తదితర విశేషపూజలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మహాభైరవ యంత్రారాధన, కాలభైరవ అష్టకపారాయణం, భైరవ సహస్రనామార్చన, అష్టజ్యోతి నారికేళ బలిప్రదానం జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాలభైరవుడిని స్మరించారు. దేవాలయ ప్రధాన అర్చకుడు సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో జరిగిన మహోత్సవాల్లో భెల్ ఉన్నతాధికారులు, కార్మికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

యోగాసనాలతో మానసిక, శారీరక ప్రశాంతత



వార్షికోత్సవంలో పాల్గొన్న అతిథులు, ప్రగతి ఎన్‌క్లేవ్ అసోసియేషన్ సభ్యులు

మియాపూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మానసిక ఒత్తిడి తగ్గి ఉల్లాసంగా ఉండాలంటే ప్రతీరోజు గంట పాటు యోగా చేయాలని ప్రముఖ యోగాగురువు డాక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. మియాపూర్ ప్రగతి ఎన్‌క్లేవ్‌లోని కళ్యాణమండపంలో యోగా ఫ్యామిలీ 11వ వార్షికోత్సవ వేడుకను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యోగా వల్ల శరీరంలోని అన్ని అవయవాలు, కణాల కదలికల వల్ల రోజంతా చురుకుగా ఉంటామన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు చేయాలని, చిన్నతనం నుంచే యోగా నేర్చుకుంటే వృద్ధాప్యం వచ్చే వరకూ ఎటువంటి రోగాలు దరిచేరవన్నారు. పాఠశాలల్లో క్రీడలతో పాటు విద్యార్థులకు యోగా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యోగాతో మానసిక ప్రశాంతత పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సమ్మెట ప్రసాద్, చౌదరి తదితరులతో పాటు ప్రగతి ఎన్‌క్లేవ్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ న్యాయ సమ్మతమే

భెల్ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్



భెల్‌కాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ న్యాయ సమ్మతమేనని, ఎస్సీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది అందరితో సమాన గౌరవం పొందాలంటే వర్గీకరణ ఉండాల్సిందేనని బీహెచ్‌ఈఎల్ ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సురేందర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో వెనకబడిన కులాలకు రిజర్వేషన్‌లు కల్పించిందని, వారికి సమాన హక్కుల కల్పన కోసం ఆనాడు ప్రత్యేక రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టారన్నారు. అయితే గత మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ షెడ్యూల్డ్ కులాల్లో ఉన్న 59 ఉపకులాలకు న్యాయం జరగాలని అందుకు ఎస్సీ వర్గీకరణ జరగాలని పోరాటం చేయడం న్యాయ సమ్మతమేనన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు సైతం గుర్తించి, రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చుని తీర్పు ఇవ్వడం అభినందించాల్సిన విషయమన్నారు. అయితే ఓవర్గం వారు దానిని వ్యతిరేకిస్తూ అడ్డుకోవడం సబబు కాదన్నారు. దానిపై కుల సంఘాలు, ప్రతినిధులు సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

రాజీవ్‌గాంధీనగర్ సమస్యల పరిష్కారానికి కృషి



రాజీవ్‌గాంధీనగర్ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ కాలనీవాసులతో శనివారం రాత్రి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యలు, కాలనీలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, పైపులైను పనులు, తాగునీటి సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వివరించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, సమస్యలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని వీలైనంత త్వరగా అన్ని పనులు పూర్తిచేయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుడ్ల శ్రీనివాస్, సీహెచ్ భాస్కర్, పోశెట్టిగౌడ్, కాలనీ వాసులు మురళీ, ఇంతియాజ్, రవి, ధనుంజయ, గుడారయ్య, సురేష్, రాము, చంద్రశేఖర్, సతీష్ పాల్గొన్నారు.



టీటీడీ పాలకమండలి సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డిని సన్మానిస్తున్న ఐటీడీపీ అధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు

టీటీడీ పాలకమండలి సభ్యుడు నర్సిరెడ్డికి సన్మానం

హైదర్‌నగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకుడు నన్నూరి నర్సిరెడ్డిని ఆదివారం ఐటీడీపీ అధ్యక్షుడు తాళికోట హరికృష్ణ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి జలవాయువిహార్ కమ్యూనిటీహాల్‌లో ఘనంగా సన్మానించారు. అంతకుముందు నర్సిరెడ్డి జేఎన్‌యూటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా సభాప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా టీటీడీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తానని అన్నారు. కార్యక్రమంలో నందమూరి సుహాసిని, అక్కయువసేన అధ్యక్షుడు హరిసురేష్‌బాబు, ఐటీడీపీ మాజీ ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ అరూప్, సత్తార్ పాల్గొన్నారు.

అట్టహాసంగా రుక్మిణీ కల్యాణం

భెల్‌కాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): భజన సాంప్రదాయం నడుమ శ్రీ రుక్మిణీ కల్యాణ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లలో గల శ్రీ మురళీకృష్ణ దేవాలయంలో ఆదివారం హరిహర గానసభ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవ గోవింద క్షేత్రంలో వేడుక నిర్వహించారు. సుగంధ పుష్పాలంకరణలో ఏర్పాటు చేసిన మండపంలో రుక్మిణీ సమేత మురళీకృష్ణ ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, గోపూజ, వసంత మాధవ కలశపూజ, అభిషేకం జరిగాయి. గాన సభ కన్వీనర్ చిదంబరం, పలువురు భాగవతార్‌ల భజన సాంప్రదాయ పద్ధతిలో రుక్మిణీ కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం ఆంజనేయ ఉత్సవం జరిగింది.

అందరికీ సంక్షేమ పథకాలు



సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ఫతేనగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొని కేక్ కట్‌చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు పంచి పెట్టారు. ఈసందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజా కంటక పాలన పోయి ప్రజా రంజక పాలన వచ్చిందన్నారు. రానున్న నాలుగు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహం రూప కల్పనపై బీఆర్ఎస్ నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 9న సెక్రటేరియెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్న తెలంగాణ తల్లి విగ్రహం సబ్బండ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదిద్దబడిందని కూకట్‌పల్లి కాంగ్రెస్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూడగానే మన తల్లిని చూసిన అనుభూతి కలుగుతోందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కుక్కల రమేష్, కె.రాజూముదిరాజ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, అబ్దుల్ బాకీ, చిటకోరు కృష్ణ, శేఖర్, మద్దూరి రాము, హరిప్రసాద్, శివచౌదరీ, రమణ, వాసు, జహంగీర్, నవాబ్, రాజ్ పటేల్, జ్యోతి, రజని పాల్గొన్నారు.

సైబర్ నేరాల డబ్బు రికవరీలో.. దేశంలోనే తెలంగాణ టాప్

- ఈ ఏడాదిలో రూ. 140 కోట్లు రికవరీ చేసి.. బాధితులకు అందజేత : డీజీపీ శిఖాగోయల్



ప్రసంగిస్తున్న శిఖాగోయల్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలను చేదించి, డబ్బు రికవరీ చేయడంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే టాప్‌లో ఉందని డీజీ, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ పేర్కొన్నారు. హైటెక్స్‌లోని శిల్పకళావేదికలో ఆదివారం జరిగిన టెడెక్స్ 10వ ఎడిషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 170 రకాల మోసాలతో సైబర్ క్రిమినల్స్ మీ డబ్బును దోచుకుంటారని తెలిపారు. సుమారు 1200 మంది హాజరైన ఈ కార్యక్రమానికి ట్యాంక్‌బండ్‌లో దూకి ఆత్మహత్యకు యత్నించిన ఎంతో మంది రక్షించిన ట్యాంక్ బండ్ శివ, సినీ దర్శకుడు నిర్మాత నాగ్ అశ్విన్, రవి ప్రభు, డాక్టర్ ప్రహ్లాద్ రామారావు ప్రఖ్యాత ఏరోస్పేస్ శాస్త్రవేత్త, ఎన్డీటీవీ ఎడిటర్ ఉమా సుధీర్, వహరేవాహ్ వెబ్‌సైట్ చెఫ్ సంజయ్ తుమ్మా, రాజ్యసభ ఎంపీ అయోధ్య రామిరెడ్డి తదితరులు హాజరై ప్రసంగించారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన



మాదాపూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పద్మావతి ఆర్ట్ అకాడమీ, సూత్ర ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ గురువర్యులు కిరణ్ శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన అలరించింది. మోదమున, వినాయక కౌతం, పుష్పాంజలి, హిమగిరితనయే, జతిస్వరం, దశావతారం, పలుకే బంగారమాయనే వంటి అంశాలపై చక్కటి అభినయంతో సందర్శకుల మదిని దోచుకున్నారు.



ఆస్పత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న దామోదర రాజనర్సింహ

ప్రజాసేవయే పరమావధిగా పనిచేయాలి

- మంత్రి దామోదర రాజనర్సింహ

రాయదుర్గం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గోపనపల్లి తండా మెయిన్‌రోడ్డులో నూతనంగా స్మై. డెంటల్ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. ఈ ఆస్పత్రిని వైద్య, ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక వసతులతో ఏర్పాటు చేసిన ఆస్పత్రి ప్రజాసేవయే పరమావధిగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, డాక్టర్ ఎస్.అరుణ్‌తేజ, ఎండీఎస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదరించాలి: ఉప కమిషనర్

జీడిమెట్ల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సమాజంలో దివ్యాంగులను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ వి.నర్సింహ అన్నారు. ఆదివారం సుభాష్‌నగర్ డివిజన్ సూరారంకాలనీ లూయిస్ బ్రెయిలీ భవనంలో వెలేర్ అసోసియేషన్ ఆఫ్ డిజెబుల్డ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప కమిషనర్ నర్సింహ, జాయింట్ కమిషనర్ కృష్ణ, ఎన్ఎఫ్‌బీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ హెచ్ఎం వెంకటేశ్వర్లుగౌడ్ పాల్గొని కేక్ కట్ చేశారు. 120మంది దివ్యాంగులకు దుప్పట్లను ఉప కమిషనర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అంజయ్యగౌడ్, నరేందర్‌రెడ్డి, యాదయ్య, సత్యం, శేఖర్‌గౌడ్, రాజ్‌కుమార్, ఆంజనేయులు, పీ.జే.ప్రకాశ్, సుధాకర్, దేవి పాల్గొన్నారు.

ఆవిష్కరణకు వేళాయె..



సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. విగ్రహాన్ని సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభ ఏర్పాట్లను చేస్తున్న కార్మికులు

సంబురం.. అబ్బురం



ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సెక్రటేరియట్ సమీపంలోని హెచ్ఎండీఏ మైదానంలో ఆదివారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత విభావరి నిర్వహించారు. వీటిని తిలకిస్తున్న ఆహుతులు



ట్రాఫిక్ జంఝాటం

ఆదివారం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ఎయిర్‌షో ముగిసిన తర్వాత సెక్రటేరియట్ మార్గంలో ట్రాఫిక్ జామ్

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086



సభ్యత్వ నమోదును ప్రారంభించిన వీరబాబు

టీడీపీ సభ్యత్వ నమోదు

జీడిమెట్ల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది.

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అడహక్ కమిటీ సభ్యులు సుంకవల్లి వీరబాబు ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో ప్రారంభించారు. పెద్దఎత్తున నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొని సభ్యత్వం తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అజయ్‌బాబు, రమేష్‌బాబు, సతీష్‌కుమార్, సుబ్రమణ్యం జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలు తీరేదెప్పుడో!

కైసర్‌నగర్‌లో వారానికి ఒకసారే తాగునీరు

- లో-ప్రెషర్‌లో సరఫరా
- పట్టించుకోని అధికారులు
- ప్రైవేట్ ట్యాంకర్లే ఆధారం

గాజులరామారం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్‌లోని కైసర్‌నగర్‌లో వారానికోసారి తాగునీరు రావడంతో ప్రజలు తాగునీటికి అల్లాడుతున్నారు. వచ్చిన నీరు సరిపోక ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడి నీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. ఒక ట్యాంకర్‌కు రూ.700 నుంచి రూ.1000 వరకు వసూలు చేస్తూ ట్యాంకర్ల నిర్వాహకులు అందిన కాడికి దండుకుంటున్నారని స్థానికులు తెలుపుతున్నారు. తాగునీరు వచ్చినా లో-ప్రెషర్‌తో వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోజు విడిచి రోజు తాగునీరు అందిస్తామని నాయకులు, అధికారులు బస్తీల్లో ఊదరగొడుతూ ఉపన్యాసాలు ఇచ్చి వెళ్తున్నారు కానీ ప్రజల కష్టాలు పట్టించుకోవడంలేదు. గెలిచి గద్దెనెక్కిన తర్వాత హామీలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపిస్తున్నారు. అభివృద్ధి అంటే హామీలతోనే సరిపెట్టడమా..? లేదా సమస్యలను పరిష్కరించడమా..? అని అధికారులు, నాయకుల తీరును దుయ్యపడుతున్నారు. నీటి కష్టాలపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేసినప్పుడే స్పందించి నీటి సమస్యను తీరుస్తామని హామీనిచ్చి వదిలేస్తూ చోద్యం చూస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు.

ఇప్పుడే నీటి కష్టాలు ఇలా ఉంటే రాబోయే కాలంలో ఇంకా ఎలా ఉంటుందని అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కైసర్‌నగర్‌లో నీటి కష్టాలను తీర్చాలని మహిళలు కోరుతున్నారు.

నీళ్లు సరిపోవడంలేదు



కైసర్‌నగర్‌లో నీటి కష్టాలు మొదలయ్యాయి. వారం రోజులకొకసారి వచ్చే నీటి కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. వచ్చి నీళ్లు సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

\- టింబర్ డిపో చందూ, కైసర్‌నగర్


నీళ్లు రాని కైసర్‌నగర్‌లోని గల్లీ

మౌలిక వసతులు కల్పించండి

ఎన్టీఆర్‌నగర్‌లో తిష్టవేసిన సమస్యలు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో సమస్యలు అధికారుల పని తీరును వెక్కిరిస్తున్నాయి. ఈ బస్తీలో 90 శాతానికి పైగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి స్థిరపడినవారే ఉన్నారు.

స్థానికంగా గల పారిశ్రామికవాడల్లో పని చేస్తూ ఉపాధిని పొందుతారు. ఇంత వరకు బాగానే ఉన్నా... వీరికి మౌలిక వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా ఎన్టీఆర్‌నగర్ నుంచి పద్మానగర్ ఫేజ్-1 వెళ్లే అమ్మవారి దేవాలయం రోడ్డు, ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే రోడ్డు పూర్తిగా గతుకులుగా మారింది. అదేవిధంగా ప్రధాన రోడ్డులో మురుగునీరు లీకవుతూ నిల్వ ఉంటోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్యలను పరిష్కరించాలని బస్తీవాసులు కోరుతున్నారు. ఈ విషయంపై కుత్బుల్లాపూర్ డివిజన్ ఏఈ మల్లారెడ్డిని వివరణ కోరగా... ఎన్టీఆర్‌నగర్‌లో పర్యటించి పరిశీలిస్తామన్నారు. అత్యవసరమైతే తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.


ఎన్టీఆర్‌నగర్ నుంచి పద్మానగర్ వెళ్లే గతుకుల రోడ్డు


రోడ్డుపై నిలిచిన మురుగునీరు

దుండిగల్‌లో నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

షాపూర్‌నగర్,డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ దుండిగల్ మండలం పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరుగుతుందని బీఆర్ఎ పార్టీ నాయకులు తెలిపారు. దీనిని పురస్కరించుకుని 129 డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో టీఐఐసీకాలనీ, సీనియర్ సిటిజన్ భవన్‌లో సమావేశాన్ని నిర్వహించారు. విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతారని, పార్టీ పిలుపు మేరకు కార్యకర్తలు తరలిరావాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో అరుణ్, సిద్దిక్, సురేష్‌బాబు, ఫిరోజ్, బషీర్, మదన్‌మోహన్, హేమలత, షెహనాజ్‌బేగం, లావణ్య, తారాబాయి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో

గండిమైసమ్మ దుండిగల్ మండల కేంద్రంలో సోమవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ భవనం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరుగనుంది. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి కేటీఆర్ హాజరవుతారని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లు తెలిపారు. జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తా : కొలన్

నిజాంపేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లిలోని సాయిక్రిష్ణహిల్స్ కాలనీ వాసులకు సీసీ రోడ్డుల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనుల కోసం తగిన ఏర్పాట్లు చేయిస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి బరోసా ఇచ్చారు. ఆదివారం కాలనీవాసుల ఆహ్వానం మేరకు వెళ్లిన హన్మంత్‌రెడ్డిని కలిసిన కాలనీవాసులు కాలనీలో ఉన్న సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి సంబందిత అధికారులతో మాట్లాడి, పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 17వ డివిజన్ అధ్యక్షుడు తిరుపతి, కాలనీ వాసులు వెంకటేశ్వర్లు, జనార్ధన్‌రెడ్డి, విజయ్, నాగేశ్వరరావు ఉన్నారు.


కాలనీ వాసులతో మాట్లాడుతున్న హన్మంత్‌రెడ్డి

నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే చర్యలు తీసుకోవాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ ఆదర్శనగర్‌లోని కమ్యూనిటీ హాల్ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా వంద గజాల స్థలంలో జీప్లస్ 2కి అనుమతులు తీసుకొని జీప్లస్ 3 నిర్మాణం చేపడుతున్నాడు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఇంటి యజమాని వద్ద ముడుపులు తీసుకొని నిమ్మకునీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అందినకాడికి దండుకొంటున్నారని సర్వత్రా ఆరోపణలు నెలకొన్నాయి. అధికారులు మారినా అవినీతి సంపాదనలు ఆగడం లేదని, తక్షణమే అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




దుప్పట్లు పంపిణీ చేసిన ఉప కమిషనర్ నర్సింహ

దివ్యాంగులను ఆదరించాలి : ఉప కమిషనర్

జీడిమెట్ల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సమాజంలో దివ్యాంగులను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ వి.నర్సింహ అన్నారు. ఆదివారం సుభాష్‌నగర్ డివిజన్ సూరారంకాలనీ లూయిస్ బ్రెయిలీ భవనంలో వెలెర్ అసోసియేషన్ ఆఫ్ డిజెబుల్డ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప కమిషనర్ నర్సింహ, జాయింట్ కమిషనర్ కృష్ణ, ఎస్ఎఫ్‌బీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ హెచ్ఎం వెంకటేశ్వర్లుగౌడ్ పాల్గొని కేక్ కట్ చేశారు. 120మంది దివ్యాంగులకు దుప్పట్లను ఉప కమిషనర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అంజయ్యగౌడ్, నరేందర్‌రెడ్డి, యాదయ్య, సత్యం, శేఖర్‌గౌడ్, రాజ్‌కుమార్, ఆంజనేయులు, పీ.జే.ప్రకాశ్, సుధాకర్, దేవి పాల్గొన్నారు.

నిఘా నేత్రాలు పనిచేయక.. లక్ష్యం నెరవేరక

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నిఘా నేత్రాలు పని చేయకపోవడం వల్ల నిర్దేశిత లక్ష్యం నెరవేరడం లేదు. ఏదైనా సంఘటన జరిగితే ఆధారాలు లభించక నేరస్తులు తప్పించుకునే అవకాశం ఉంది. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 11 వేల సీసీ కెమెరాలు ఉన్నాయి. పోలీసులు నేను సైతం కార్యక్రమంలో భాగంగా 8వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించి వాటికి జీయో ట్యాగింగ్ చేశారు. అలాగే కాలనీల్లో 1,145 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిలో ప్రస్తుతం 565 మాత్రమే పని చేస్తున్నాయి. సుచిత్రా కూడలి నుంచి కొంపల్లి జాతీయ రహదారి విస్తరణ పనులు శరవేగంగా జరుతున్నాయి. సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో కూడా రోడ్డు పనులు జరుగుతుండటంతో అవి పనిచేయడం లేదు. ఇటీవల కొంపల్లిలో ఒక ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. గుర్తు తెలియని వ్యక్తి వాహనాన్ని తీసుకొని వెళ్లి రెండు కిలోమీటర్ల దూరంలో వదిలేశాడు. దీంతో వాహనాన్ని గుర్తించడానికి సీసీ ఫుటేజీలో పరిశీలించినా ఫలితం లేకుండాపోయింది.


పని చేయని సీసీ కెమెరా

ఇప్పటికైనా సీసీ కెమెరాలు పనిచేసేవిధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మేడ్చల్ మండల గుండ్లపోచంపల్లి పరిధిలోని మైసమ్మగూడలో 13 ఇంజనీరింగ్ కళాశాలలు, రెండు ఫార్మసీ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలలు నడిచే రోజుల్లో సుమారుగా 35వేలమంది పైచిలుకుగా రాకపోకలు సాగిస్తుంటారు. మైసమ్మగూడ, దూలపల్లి, కొంపల్లి ప్రాంతాల్లో కళాశాలలో పాటు వందకు పైగా హాస్టల్స్ ఉన్నాయి. రద్దీ ప్రదేశాల్లో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయలేదు. ఏదైనా సంఘటన జరిగితే నిందితులను గుర్తించడం కష్టతరంగా మారుతోంది.

మరమ్మతులు చేయిస్తాం

జాతీయ రహదారిపై పనులు జరుగుతుండటంతో కొన్నిచోట్ల సీసీ కెమెరాలు పని చేయడం లేదు. త్వరలోనే వాటికి మరమ్మతులు చేయిస్తామన్నారు. ప్రతీ కెమెరాకు జీయో ట్యాగింగ్ చేస్తున్నాం. దేవాలయాలు, మసీదులు ఉన్న ప్రాంతాల్లో కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్నామని ఆయన అన్నారు.

\- కె. విజయ్‌వర్ధన్, సీఐ, పేట్‌బషీరాబాద్


కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నర్సింహ

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహణ

కుత్బుల్లాపూర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఎంతోకాలంగా పరిష్కారానికి నోచుకోక ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించుకునేందుకే ప్రజావాణిని నిర్వహిస్తున్నట్లు కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహ తెలిపారు. ప్రతి సోమవారం కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి వచ్చి ప్రజలు నేరుగా సమస్యలను వివరిస్తూ దరఖాస్తు చేసుకుంటే పరిష్కరించేందుకు దోహదపడుతుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

కొంపల్లిలో రక్తదాన శిబిరం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్‌లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్లో మాజీ ప్రధాని సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా నేడు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ శిబిరాన్ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ సౌజన్యంతో నిర్వహించే కార్యక్రమానికి యువకులు హాజరై రక్తదానం చేయాలని కోరారు.

కార్యాలయానికి బోర్డు ఏర్పాటుచేయాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఎక్కడ..? ఇప్పుడు స్థానికంగా ఎక్కడ ఉందనే ప్రశ్నలు వస్తున్నాయి.

ఆ కార్యాలయానికి వెళ్లాలంటే ఎదురయ్యే వారిని అడగాల్సిన పరిస్థితి దాపురించిందని పలువురు అధికారుల తీరుపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం కార్యాలయ బోర్డునైనా ప్రధాన రహదారికి కొద్ది దూరంలో ఏర్పాటు చేస్తే తెలిసే పరిస్థితి ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అట్టహాసంగా రుక్మిణీ కల్యాణం

ఖైల్‌కాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : భజన సాంప్రదాయం నడుమ శ్రీ రుక్మిణీ కల్యాణ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లలో గల శ్రీ మురళీకృష్ణ దేవాలయంలో ఆదివారం హరిహర గానసభ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవ గోవింద క్షేత్రంలో వేడుక నిర్వహించారు. సుగంధ పుష్పాలంకరణలో ఏర్పాటు చేసిన మండపంలో రుక్మిణీ సమేత మురళీకృష్ణ ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, గోపూజ, వసంత మాధవ కలశపూజ, అభిషేకం జరిగాయి. గాన సభ కన్వీనర్ చిదంబరం, పలువురు భాగవతార్‌ల భజన సాంప్రదాయ పద్ధతిలో రుక్మిణీ కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం ఆంజనేయ ఉత్సవం జరిగింది.

శిథిలావస్థలో మహిళా మండలి భవనం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ భగత్‌సింగ్ నగర్‌లోని మహిళా మండలి భవనం శిథిలావస్థకు చేరుకుంది. గతంలో ఆ కాలనీతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన డ్వాక్రా గ్రూపు సంఘాల మహిళలకు ఈ భవనం ఉపయోగపడేది. అయితే దీనికి మరమ్మతులు చేయించాలని మహిళలు అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలిపినా ప్రయోజనంలేదని మహిళలు తెలుపుతున్నారు. దీనికి మరమ్మతులు చేయిస్తే ఇతర సామాజిక అవసరాలకు ఆ భవనం ఉపయోగపడుతుందని పలువురు సూచిస్తున్నారు.


శిథిలావస్థలో ఉన్న భవనం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు

ఘనంగా గీతా జయంతి మహోత్సవం

నిజాంపేట్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): భగవద్గీత ఈ భూమిపై అవతరించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లో శనివారం రాత్రి 5161వ గీతా జయంతి మహోత్సవాన్ని గీతా పరివార్ డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగవద్గీత, కృష్ణపూజ, భగవద్గీత శ్లోకాల సామూహిక పారాయణంతో పాటు చిన్నారులకు క్విజ్, రంగులు పూరించే పోటీలను నిర్వహించి, బహుమతులు అందజేశారు. భగవద్గీత శ్లోకాలను కంఠస్తం చేసిన వారిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముందు శ్రీకృష్ణుని ప్రతిమ, భగవద్గీత గ్రంథాలను పల్లకిలో ఉంచి శోభయాత్ర నిర్వహించారు. గీతా పరివార్, దక్షిణాంచల్, ప్రముఖ్ హరి నారాయణ్ ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ ధర్మ జాగరణ ప్రముఖ అత్యుతమ్ మురహరి ముఖ్య వక్తగా విచ్చేసి, తమ అమూల్యమైన సందేశాన్ని వినిపించారు. గీతా జయంతి మహోత్సవ కార్యక్రమంలో పట్టాభిరామాంజనేస్వామి జన్మస్థాన కమిటీ చైర్మన్ సుదీర్‌రెడ్డి, రాజారెడ్డి, సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మైలారం అశోక్, రామాంజనేయులు, శేఖర్, రఘువర్మ, హరిత, సూర్యనారాయణ, భాస్కర్‌రావు, రవీంద్ర, అపర్ణ, ధన్‌రాజులతో పాటు చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రగతినగర్ పుర వీధుల్లో భగవద్గీత జయంతి వేడుకలు

వర్గీకరణ న్యాయ సమ్మతమే

ఖైల్‌కాలనీ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ న్యాయ సమ్మతమేనని, ఎస్సీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది అందరితో సమాన గౌరవం పొందాలంటే వర్గీకరణ ఉండాల్సిందేనని బీహెచ్‌ఈఎల్ ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సురేందర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో వెనకబడిన కులాలకు రిజర్వేషన్‌లు కల్పించిందని, వారికి సమాన హక్కుల కల్పన కోసం అప్పట్లో ప్రత్యేక రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టారన్నారు. అయితే గత మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ షెడ్యూల్డ్ కులాల్లో ఉన్న 59 ఉపకులాలకు న్యాయం జరగాలని అందుకు ఎస్సీ వర్గీకరణ జరగాలని పోరాటం చేయడం న్యాయ సమ్మతమేనన్నారు.

ఇటీవల సుప్రీంకోర్టు సైతం గుర్తించి, రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం అభినందించాల్సిన విషయమన్నారు. అయితే ఓవర్గం వారు దానిని వ్యతిరేకిస్తూ అడ్డుకోవడం సబబు కాదన్నారు. దానిపై కుల సంఘాలు, ప్రతినిధులు సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

సైబర్ నేరాల్లో డబ్బు రికవరీలో.. దేశంలోనే తెలంగాణ టాప్

- ఈ ఏడాదిలో రూ. 140 కోట్లు రికవరీ చేసి.. బాధితులకు అందజేత : డీజీపీ శిఖాగోయల్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలను చేదించి, డబ్బు రికవరీ చేయడంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే టాప్‌లో ఉందని డీజీ, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ పేర్కొన్నారు. హైటెక్స్‌లోని శిల్పకళావేదికలో ఆదివారం జరిగిన టెడెక్స్ 10వ ఎడిషన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 170 రకాల మోసాలతో సైబర్ క్రిమినల్స్ మీ డబ్బును దోచుకుంటారని తెలిపారు. సుమారు 1200 మంది హాజరైన ఈ కార్యక్రమానికి ట్యాంక్‌బండ్‌లో దూకి ఆత్మహత్యకు యత్నించిన ఎంతో మంది రక్షించిన ట్యాంక్‌బండ్ శివ, సినీ దర్శకుడు నిర్మాత నాగ్ అశ్విన్, రవి ప్రభు, డాక్టర్ ప్రహ్లాద్ రామారావు ప్రఖ్యాత ఏరోస్పేస్ శాస్త్రవేత్త, ఎన్టీవీ ఎడిటర్ ఉమా సుధీర్, వహరేవాహ్ వెబ్‌సైట్ చెఫ్ సంజయ్ తుమ్మా, రాజ్యసభ ఎంపీ అయోధ్య రామిరెడ్డి తదితరులు హాజరై ప్రసంగించారు.


ప్రసంగిస్తున్న శిఖాగోయల్



ఎన్‌క్లేవ్‌లోని కొటక్ సిగ్నేచర్ గ్రేటర్ కమ్యూనిటిలో ఉచిత వైద్య శిబిరం

ఉచిత వైద్య శిబిరం

దుండిగల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ, మల్లంపేట ఎన్‌క్లేవ్‌లోని కొటక్ సిగ్నేచర్ గ్రేటర్ కమ్యూనిటీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. శిబిరాన్ని భార్గవి ఫిజియోథెరపి క్లినిక్, విజయ డయాగ్నిక్ సంయుక్తంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

దుండిగల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మేడ్చల్ జిల్లాశాఖ కార్యవర్గ సమావేశం ఆదివారం బౌరంపేట ప్రభుత్వ పాఠశాలలో జరిగింది. ఈ నెల 17వ తేదీన ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్మాగ్రహ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీనారాయణ, గడప నవీన్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను, ఉపాధ్యాయులకు రావాల్సిన నాలుగు డీఏ, పీఆర్‌సీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, ఉప్పరి సురేందర్, వెంకటేశ్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

ఆవిష్కరణకు వేళాయే..



సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. విగ్రహాన్ని సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభ ఏర్పాట్లను చేస్తున్న కార్మికులు

సంబురం.. అబ్బురం



ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సెక్రటేరియట్ సమీపంలోని హెచ్ఎండీఏ మైదానంలో ఆదివారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత విభావరి నిర్వహించారు. వీటిని తిలకిస్తున్న ఆహుతులు



ట్రాఫిక్ జంఝాటం

ఆదివారం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ఎయిర్‌షో ముగిసిన తర్వాత సెక్రటేరియట్ మార్గంలో ట్రాఫిక్ జామ్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
పున్నారావు: 9985921366